TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 30 23-6-2025 సోమవారం పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, M Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri

## నాన్ టాక్స్ రెవెన్యూ ఆదాయాలు పెంచండి - భట్టి

(సందేశం టైమ్స్ జూన్ 22): తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు కీలక సూచనలు చేశారు. ఆదాయ వనరులు మెరుగుపర్చే దిశగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నాన్ టాక్స్ రెవెన్యూలను పెంచేందుకు ప్రణాళికా బద్ధంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాల్లో పన్నేతర ఆదాయాలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.రాజధాని ఖర్చులకు ఆదాయ వనరులు పెంపు అవసరం భట్టి పేర్కొన్నట్లు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా ఖర్చులు చేయాల్సిన పరిస్థితి ఉంది. దీనికోసం పన్నుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు రెగ్యులేటరీ ఫీజులు, లైసెన్స్ ఫీజులు, జరిమానాలు, ప్రభుత్వ ఆస్తుల లీజులు, ఖనిజ మౌలిక వనరుల లాభాలు వంటి నాన్ టాక్స్ ఆదాయాలను కూడా సమర్థంగా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఇది ప్రభుత్వ ఖజానాకు విశేషంగా సహాయపడుతుందని భట్టి స్పష్టం చేశారు.ప్రతీ శాఖ తన వంతు బాధ్యత తీసుకోవాలి ప్రతీ శాఖ తమవద్ద ఉన్న వనరుల ద్వారా



ఆదాయం పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని భట్టి సూచించారు. పన్నులే కాకుండా ఇతర మార్గాల్లోనూ ఆదాయ వృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తుచేశారు. తద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు గణనీయంగా నిధులు సమకూరే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

## సీట్లు వందల్లో

# దరఖాస్తులు వేలలో




బాసర (సందేశం టైమ్స్ జూన్ 22): ఆర్జీయూకేటీ యూనివర్సిటీ బాసర మహబూబ్ నగర్ కేంద్రాలలో 2025–26 విద్యా సంవత్సరానికి ఆరు సంవత్సరల ఇంటిగ్రేటెడ్ బి టెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ముగిసిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ తెలిపారు . బాసర 1500,మహబూబ్ నగర్ 180 సీట్లకు 20258 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ, దరఖాస్తుల పరిశీలన అనంతరం జూలై 4వ ఎంపిక జాబితా విడుదల చేయనున్నట్లు చెప్పారు. జూలై 7వ తేదీ నుండి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని వీసీ తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



నిజామాబాద్:(సందేశం టైమ్స్ జూన్ 22): స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా నిర్ణయం జరగలేదని అన్నారు. ఇవాళ(ఆదివారం) నిజామాబాద్ జిల్లాలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులకు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు మహేష్ కుమార్ గౌడ్.ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలని కేడర్‌కి మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. కార్యకర్తలకు పార్టీలో తగిన గౌరవం ఇస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం భారీ స్థాయిలో అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నాసిరకం పనులు చేశారని ధ్వజమెత్తారు. జడ్జీలు, సినీ తారలు, బడా నాయకుల ఫోన్‌లు 650కు పైగా ట్యాప్ చేసిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్‌దని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఆరోపించారు. దేశ చరిత్రలోనే అతి పెద్ద నేరం ఫోన్ ట్యాపింగ్ అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో భాగం పంచుకున్న ప్రతీ ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

## అధికారులు పనుల్లో వేగం పెంచాలి..

## మంత్రి వెంకట్‌రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్:(సందేశం టైమ్స్ జూన్ 22): మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ సెక్రటేరియట్‌లో ఇవాళ(ఆదివారం) ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో పలు అంశాలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి వెంకట్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో కొనసాగుతున్న పనుల్లో వేగం పెంచాలని సూచించారు.త్వరగా వాడుకలోకి వచ్చే పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. పెండింగ్‌లో ఉన్న 5 జిల్లా సమీకృత కార్యాలయాలు, ఆర్వోబీల నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆదేశించారు. మంచి రోడ్లు ఉంటే రవాణా సౌకర్యం పెరుగుతుందని.. అది అభివృద్ధికి సూచిక అవుతుందని తెలిపారు. నిర్మాణం చివరి దశలో ఉన్న ఆర్వోబీలు, మెడికల్ కాలేజీలు, టిమ్స్‌పై దృష్టి సారించాలని అన్నారు. వర్క్ ఏజెన్సీల పెండింగ్ బిల్లులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో మాట్లాడతానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో

## తెలంగాణ అభివృద్ధి మోడల్‌ను చాటి చెప్పిన కేటీఆర్

(సందేశం టైమ్స్ జూన్ 22): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో “గవర్నింగ్ ఇన్నోవేషన్ ఏ తెలంగాణ కేస్ స్టడీ” అనే అంశంపై ప్రసంగించిన కేటీఆర్.. తెలంగాణలో గత దశాబ్దంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేసిన వినూత్నమైన, ప్రేరణ కలిగించే పాలన విధానాలను వివరించారు.

ఈ ఫోరంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రబల నాయకత్వం, సమావేశత్మక అభివృద్ధి, సాంకేతికతలో నాయకత్వం వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్రాన్ని ఒక అభివృద్ధి మోడల్‌గా ఎలా తీర్చిదిద్దారో వివరిస్తూ విద్యార్థులు, పరిశోధకులు, ఆలోచన నాయకులను ఆకట్టుకున్నారు.అంతేకాకుండా, తెలంగాణ పాలన, రాజకీయాలు, అభివృద్ధి మార్గాలపై ప్రఖ్యాత ప్రొఫెసర్ మాయా ట్యూడర్‌తో జరిగిన ఆసక్తికరమైన చర్చలో కేటీఆర్ పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, మేధావులు, ఆలోచన నాయకులతో కేటీఆర్ గలవుగా మమేకమయ్యారు. ఈ వేదికపై తెలంగాణను ప్రపంచానికి చాటి చెప్పిన ఆయన ప్రసంగం




శ్లాఘనీయమైంది.ఇక వచ్చే వారం రోజుల పాటు కుటుంబంతో కలిసి కొంత సమయం గడిపేందుకు విరామం తీసుకుంటున్నట్లు కేటీఆర్ తెలిపారు. పాలకుడిగా శ్రమించిన తరువాత, వ్యక్తిగత జీవితానికి కాస్త విశ్రాంతి అవసరమని ఆయన వ్యాఖ్యానించారు.

## గోదావరి నదీ జలాల వివాదాలపై కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం

హైదరాబాద్:(సందేశం టైమ్స్ జూన్ 22): గోదావరి నదీ జలాల వివాదాలపై కొత్త ట్రిబ్యునల్ వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇందులో భాగంగానే తెరపైకి గోదావరి ట్రిబ్యునల్ వచ్చింది. ఇటీవల కేంద్ర జలమంత్రిత్వ శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సంబంధిత అధికారులతో చర్చించారు. మహారాష్ట్ర ,తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో గోదావరీ నదీ పరివాహక ప్రాంతం ఉంది. గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధిత రాష్ట్రాలు ప్రణాళికలు వేసుకుంటున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల మధ్య జలాల వినియోగంపై వివాదాలు



వస్తున్నాయి.తాజాగా గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ పోలవరం, బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌లకు ప్రతిపాదనలు చేసింది. అయితే ఈ విషయంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. మరోవైపు గోదావరి మిగులు, వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్‌లకు చత్తీస్‌ఘడ్ శ్రీకారం చుట్టింది. రాష్ట్రాల మధ్య వివాదాలు, తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతుండటం, ఫిర్యాదులు కూడా పెద్ద ఎత్తున వస్తోండటంతో ఏం చేయాలనే దానిపై కేంద్రప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఏ రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా చూస్తామని కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ దిశలో గోదావరి నదీ జలాల ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని కేంద్ర జల మంత్రిత్వ శాఖ భావిస్తోంది.

# ఆయేషా మీరా హత్య కేసులో ముగిసిన సీబీఐ విచారణ




అమరావతి:(సందేశం టైమ్స్ జూన్ 22): ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో సీబీఐ అధికారుల విచారణ ముగిసింది. ఏడేళ్ల నుంచి సీబీఐ అధికారులు ఈ కేసుని విచారణ చేశారు. 2018లో పున: విచారణ చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. మొదట సిట్‌కి హైకోర్ట్ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. సిట్ దర్యాప్తులో పురోగతి లేదని, సీబీఐ విచారణ చేయాలని హైకోర్ట్ ఆదేశించింది. విచారణ పూర్తి నివేదికను సీల్డ్ కవర్‌లో సీబీఐ అధికారులు హైకోర్టుకి అందజేశారు. అయితే సీబీఐ కోర్టులో నివేదిక కాపీ అందించాలని సీబీఐకి హైకోర్ట్ ఆదేశించింది. ఈ కేసుని వచ్చే వారానికి ఏపీ హైకోర్ట్ విచారణ వాయిదా వేసింది. కాగా, ఆయేషా మీరా హత్య కేసులో దర్యాప్తు పూర్తిచేశామని సీబీఐ అధికారులు హైకోర్ట్‌కి నివేదించారు. విజయవాడ కోర్టులో ఇవాళ ఫైనల్ రిపోర్ట్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని అభ్యర్థించారు. ఫైనల్ రిపోర్ట్ వేసేందుకు హైకోర్ట్ అనుమతించింది. సీల్డ్ కవర్లో ఫైనల్ రిపోర్ట్ కాపీలను హైకోర్ట్‌కి సీబీఐ అధికారులు సమర్పించారు. వాటిని భద్రపరచాలని రిజిస్ట్రీకి ఏపీ హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. విజయవాడలోని ఓ హాస్టల్‌లో 17 ఏళ్ల అయేషా మీరా అనే ఫార్మసీ విద్యార్థినిపై అత్యాచారం చేసి దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటన 2007 డిసెంబర్27వ తేదీన జరిగింది. తాను ఉంటున్న హాస్టల్‌లోని బాత్‌రూమ్‌లో కత్తిపోట్లతో ఆయేషా మీరా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.

# ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి



మార్టూరు,:(సందేశం టైమ్స్ జూన్ 22): : పర్చూరు నియోజకవర్గంలో ఆయిల్‌ఫాం ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని, ఆయిల్ ఫామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అంది స్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశి వరావు అన్నారు. మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయిల్‌ఫామ్ కంపెనీ అజంతా సోయలిమిటెడ్ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఏలూరి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆయిల్‌ఫామ్ సాగు పట్ల రైతులు ఆసక్తికనబరుస్తున్నారన్నారు. సంబంధిత ఉత్పత్తులకు డిమాండు ఉందన్నారు. ఆ పంటసాగు చేసే రైతులకు భవిష్యత్తులో ఎంతో ప్రయోజనం ఉ ంటుందన్నారు. రైతులు లాభదాయక పంటల వైపు దృష్టి సారించాలన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతికసహాయం, మార్కెటింగ్ స దుపాయాలు తదితర విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. వ్యవసాయరంగానికి ప్రోత్సా హం కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేస్తే గ్రామీణ ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ముఖ్యంగా మార్టూరు మండలంలో రైతులు పామాయిల్ సాగు చేపట్టే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. పంట సాగుచేసే రైతులకు హెక్టారుకు రూ.20 వేల విలువైన 150 మొక్కలను ఉ చితంగా పంపిణీ చేస్తుందన్నారు. అంతేగాకుండా రైతులకు ఏడాదికి మొక్కల మెయిన్ టెయిన్స్ నిమిత్తం రూ.5250 రులను పెట్టుబడిగా ఇస్తుందన్నారు.

# ఉల్లి..లొల్లి!



**10 రోజుల్లో కిలోకి రూ.5 పెంపు**
**%ప్రస్తుతం కిలో రూ.29**
**మరింత పెరిగే అవకాశం**
**నిలకడగా కూరగాయల ధరలు**

కార్పొరేషన్(కాకినాడ):(సందేశం టైమ్స్ జూన్ 22): : ఉల్లి ధరలు మళ్లీ పరుగుపెడుతున్నాయి. మిగిలిన కూరగాయల ధరలు నిలకడగా ఉ న్నప్పటికీ ఉల్లిపాయల ధర మాత్రం పెరుగుతోంది. ఈనెల 9వ తేదీకి కిలో ధర రూ.24 ఉండేది. తర్వాత హెూల్‌సేల్ మార్కెట్‌లో ఉల్లి ధర పెరిగింది. దీంతో క్రమంగా రైతు బజారులో కూడా ఉల్లి ధర రూ.24 నుంచి రూ.29 చేరింది. రాబోయే రోజుల్లో ఉల్లి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల మహారాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల ఉల్లి తడిసి పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మార్కె ట్‌కు తక్కువగా దిగుమతి అవుతోంది. దీంతో ఉల్లి ధర పెర గడం ప్రారంభించింది. బస్తా (50 కిలోలు) నాణ్యమైనవి రూ.1200కు విక్రయిస్తున్నారు. గత నెల వరకు ఈ రకం రూ.1000కే విక్రయించేవారు. ఇప్పుడు నాణ్యమని చెప్పే ఉల్లి కూడా నిల్వకు ఆగదని వ్యాపారులే చెబుతున్నారు. గతంలో తాడేపల్లిగూడెం మార్కెట్ నుంచి పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు కూడా ఎగుమతి అయ్యేవి. కానీ ఇప్పుడు వ్యాపారులే నేరుగా తాడేపల్లిగూడెంతో సంబంధం లేకుండా పశ్చిమ బెంగాల్‌కు ఎగుమతి చేసేస్తున్నారు.

# బాబోయ్.. పులి



కంభం, :(సందేశం టైమ్స్ జూన్ 22): : నల్లమల అటవీ సమీప గ్రామాల్లో పెద్దపులి పంజా దెబ్బకు రెండు నెలల వ్యవధిలోనే 10కిపైగా పశువులు మృత్యువాత పడ్డాయి. ముఖ్యంగా అర్థవీడు మండలంలో రాత్రి వేళల్లో పులి సంచరిస్తూ మేతకు వెళ్లిన పశువులను, ఆవులను, ఎద్దులను చంపేస్తున్నది. తాజాగా సాయంత్రం దొనకొండ ప్రాంతంలో మేతకు వెళ్లిన ఆవుపై పెద్దపులి దాడి చేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆవు తప్పించుకుని వచ్చి గ్రామసమీపంలో పడిపోయింది. శుక్రవారం ఉ దయం ఆవును గుర్తించి ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. గడిచిన రెండు నెలల కాలంలో నల్లమల అటవీ సమీప గ్రామాల్లో 6 ఎద్దులు, 4 ఆవులను పెద్దపులి చంపేసింది. అర్థవీడు మండలంలోని బొల్లుపల్లి, పాపినేనిపల్లి, కొత్తూరు, వీరభద్రాపురం, దొనకొండ, వెలగలపాయ లోయల్లో, యర్రగొండపాలెం, తుమ్మలబయలు తదితర గ్రామాల్లో పెద్దపులి దాడి చేసి 10 పశువులను చంపేసింది.

# ఉత్సాహంగా యోగాంధ్ర



దర్శి::(సందేశం టైమ్స్ జూన్ 22): 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమంలో దర్శి టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, సిఐ రామారావు, కమిషనర్ మహేశ్వరరావు, తహశీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో కృష్ణమూర్తి, టిడిపి బీజేపీ జనసేన పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు, అన్నీ డిపార్ట్ మెంట్ ల అధికారులు ఉద్యోగులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, దర్శి టౌన్ కు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం



యద్దనపూడి :(సందేశం టైమ్స్ జూన్ 22): మండలంలోని గ్రామాలలోని శనివారం ఉన్నత పాఠశాలలో ప్రపంచ పదకొండవ యోగ దినోత్సవం నిర్వహించారు. మండలంలోని అనంతరం ఉన్నత పాఠశాలలో జరిగిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మహమ్మద్ జావేద్ పాల్గొని మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంత వస్తుందని అన్నారు. మానసిక ప్రశాంతత ఉన్నప్పుడు ఆరోగ్యంగా ఉ ంటామన్నారు. దాని ద్వారా మన లక్ష్యాల మీద శ్రద్ధగా పనిచేసే దానికి అవకాశం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. వాటి సాధనకు నిరంతర శ్రమ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి. టి. వి కృష్ణ, పంచాయితీ కార్యదర్శి మోహన్, బాబు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాఘవరెడ్డి, టీచర్లు ప్రసాదరావు, కృష్ణారెడ్డి, రామ మోహన్, యోహాన్,రజిని, శ్రీదేవి గ్రామ నాయకులు తారక రామారావు, వంశీకృష్ణ, వాసు, ఆరికట్ల సాంబశివరావు, గ్రామ యువకులు చందు, సాంబశివరావు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యల్లనూరు ఘనంగా యోగాంధ్ర దినోత్సవం



యల్లనూరు::(సందేశం టైమ్స్ జూన్ 22): అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ప్రతిష్టత్మాకంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ సందర్భంగా మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, సచివాలయాలలు, ఉ పాధి పని ప్రదేశాలలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్బంగా అధికారులు స్థానిక మండల కేంద్రంలో 9 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో జిల్లా ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, ఆదర్శ పాఠశాల, సచివాలయలు 2, ఆర్డీటి పాఠశాల, ప్రాథమికొన్నత పాఠశాలలు 3 వెలుగు కార్యాలయంలో అధికారులతో పాటు ప్రజలు, విద్యార్థులు యోగలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ కరుణసాగర్ మాట్లాడుతూ యోగ దినచర్యలో ఓ భాగం కావాలని ప్రజలు ఆరోగ్యం గా ఉండాలన్న సంకల్ప దీక్ష ప్రభుత్వానిదని అందుకోసం నెల రోజుల పాటు సుదీర్ఘంగా యోగ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రజలందరిని యోగలో భాగస్వామ్యం చేయాలి. అందుకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అన్నారు. ఇక పై ప్రజలు అందరు ప్రతి రోజు యోగతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి, ఏఓ వాసుదేవర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది విద్యార్థులు, ప్రజలు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో ప్రత్యేక యోగా కార్యక్రమం



మంగళగిరి:(సందేశం టైమ్స్ జూన్ 22): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర -2025కార్యక్రమంలో భాగంగా మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మండపం మైదానంలో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం వ్యవస్థాపకులు పడమట రాధాకృష్ణ యోగి గురూజీ యోగా సాధకుల చే యోగాసనాలు చేయించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో నగర కమిషనర్ అలీం భాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల లతో పాటు పలువురు నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పీలేరులో అట్టహాసంగా యోగాంధ్ర కార్యక్రమం



పీలేరు:(సందేశం టైమ్స్ జూన్ 22): పీలేరులో యోగాంధ్ర కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లక్ష్యంగా చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పీలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణం, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంతో పాటు పలు ప్రాంతాల్లో యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉద్యాన శాఖ అధికారి సుకుమార్ రెడ్డి ప్రత్యేక అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పీలేరు డివిజన్ అగ్రికల్చర్ ఏడి వై వి రమణ రావు, రాయచోటి ఏడి శ్రీలత, సచివాలయ కార్యదర్శిలు బాబాజాన్, గీత, తదితరులు పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీడీవో శివశంకర్, తహశీల్దారు శివకుమార్, పంచాయితీ ఇంచార్జ్ ఈవో, డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్ ఖాన్, ఐసిడిఎస్ పీలేరు ప్రాజెక్టు సిడిపిఓ రాజమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరులో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం అనంతరం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్ ఖాన్ అందరి ఆరోగ్యం కోసం యోగ కార్యక్రమాలను తమ వంతు కర్తవ్యంగా భావించి కొనసాగించేందుకు కృషి చేస్తామంటూ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# 88 గ్రామాల్లో 'పీఎంజుగా' సర్వే



## కొత్తూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఏపీవో చిన్నబాబు

కొత్తూరు,(సందేశం టైమ్స్) జూన్ 22: సీతంపేట ఐటీడీఏ పరిధిలోని రెండు జిల్లాల పరిధిలో 88 గిరిజన గ్రామాల్లో పీఎంజుగా సర్వే చేపడుతున్నామని, ఈ సర్వే గిరిజనుల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. అల్తి పంచాయతీ తామరగూడలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్వతీపురం మన్యం జిల్లాలో 54, శ్రీకాకుళం జిల్లాలో 34 గిరిజన గ్రామాలను ఈ సర్వేకు ఎంపిక చేశారన్నారు. గ్రామాల్లో సర్వే చేపట్టి సమస్యలను గుర్తించడం ద్వారా వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. ప్రభుత్వ పథకాలు సజావుగా పొందేందుకు ఈ సర్వే ప్రామాణికంగా మారనుందన్నారు. ఇంటింటికీ వెళ్లి వివిధ అంశాలపై సర్వే చేపడతారని, ప్రతి ఒక్కరు సర్వేకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ అన్నదొర, ఎంపీడీవో వి.నీరజ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు సులభతరంగా బోధన చేపట్టాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. ఎస్ఎస్‌మణుగులోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది, పది తరగతుల విద్యార్థులతో మాట్లాడుతూ బో?ధ నపై ఆరా తీశారు. భోజన నిర్వహణ, పరిస రాల పరిశుభ్రతలను పరిశీలించారు. మెనూ నిర్వ హణలో వైఫల్యాలు ఉండకూడదని, పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిం చాలని హెచ్ఎం తత్ర అబ్బాయికి సూచిం చారు. కార్యక్రమంలో వార్డెన్ జీవనరావు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

# షాపింగ్ సందడి



- ♦ శ్రీకాకుళంలోని వస్త్రదుకాణంలో కిటకిటలాడుతున్న కొనుగోలుదారులు
- ♦ జిల్లాలో జోరుగా సాగుతున్న వ్యాపారాలు
- ♦ ఎక్కడ చూసినా.. కొనుగోలుదారుల రద్దీ
- ♦ 'తల్లికి వందనం' నిధులు సద్వినియోగించుకునేలా ప్రణాళికలు

శ్రీకాకుళం/నరసన్నపేట,(సందేశం టైమ్స్) జూన్ 22: పండగ సీజన్ మాదిరి జిల్లాలో ఎక్కడ చూసినా మార్కెట్ సందడి కనిపిస్తోంది. వస్త్రదుకాణాలు, పుస్తకాలు, బ్యాగ్‌లు, షూలు, సైకిళ్లు తదితర విక్రయ కేంద్రాలతోపాటు బంగారం షాపులు జనంతో నాలుగు రోజుల నుంచి కిటకిటలాడుతున్నాయి. శ్రీకాకుళంతోపాటు ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస, నరసన్నపేట, ఆమదాలవలస, పాతపట్నం తదితర ప్రాంతాల్లో షాపులన్నీ కొనుగోలుదారులతో రద్దీగా ఉన్నాయి. ప్రభుత్వం 'తల్లికి వందనం' నిధులు జమ చేయడమే ఇందుకు కారణమని స్పష్టమవుతోంది. ఇటీవల ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సంబంధించి.. వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో 'తల్లికి వందనం' పథకం పేరిట రూ.13వేలు చొప్పున నిధులు జమ చేసిన విషయం తెలిసిందే. ఈ డబ్బులతో అందరూ సంతోషంగా షాపింగ్ చేస్తూ.. తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసుకుంటున్నారు. వాస్తవానికి జూన్‌లో వ్యాపారాలు డల్‌గా ఉంటాయి. కానీ, సీఎం చంద్రబాబు పుణ్యమా? అని తమ వ్యాపారాలు జోరందుకున్నాయని వ్యాపారులు కూడా సంబరపడుతున్నారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు పడడంతో.. పండగ సీజన్ మాదిరి వ్యాపారాలు సాగుతున్నాయని పేర్కొంటున్నారు. జమ్ము గ్రామానికి చెందిన రావాడ తనూజ నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. జమ్ము నుంచి సుమారు మూడు కిలోమీటర్ల మేర దూరంలోని ఉన్న పాఠశాలకు ఆటోలో వెళ్లి వచ్చేది. ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం పథకం కింద తనూజ తల్లి రమణమ్మ బ్యాంకు ఖాతాలో రూ.13వేలు జమ చేసింది. ఆ డబ్బులను సద్వినియోగం చేసేలా తనూజ కోసం ఆమె తల్లిదండ్రులు రమణమ్మ, కృష్ణ సైకిల్ కొనుగోలు చేశారు. రెండు రోజులుగా ఆ సైకిల్‌పైనే పాఠశాలకు వెళ్లి వస్తుండడంతో తనూజలో ఆనందం వ్యక్తమవుతోంది. ఇదే మాదిరి చాలామంది తల్లిదండ్రులు 'తల్లికి వందనం' పథకానికి గుర్తుగా సైకిళ్లు, వెండీ పట్టీలు, కొద్దిపాటి బంగారు ఆభరణాలను కొనుగోలు చేస్తున్నారు.

# తెరచుకున్న జీడి పరిశ్రమలు

## పలాసలోని జీడి పిక్కలు పీలింగ్ చేస్తున్న మహిళా కార్మికులు



## కార్మికుల్లో ఆనందం

పలాస,(సందేశం టైమ్స్) జూన్ 22: పలాస–కాశీబుగ్గలో జీడి పరిశ్రమలు తెరుచుకున్నాయి. జీడిపప్పునకు మార్కెట్ లేకపోవడం, సరకులు పేరుకుపోవడం వంటి కారణాలతో జీడి పరిశ్రమలు 19 రోజులు బంద్ పాటించాయి. పరిశ్రమలు తెరిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని కార్మికసంఘ నాయకులు ఆందోళన నిర్వహించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు యజమానులే అనుకున్న సమయానికి పరిశ్రమలు తెరవడంతో కార్మికులు ఊపిరి పీల్చుకున్నారు. జంట పట్టణాల్లో మొత్తం అన్నీ పరిశ్రమలు తెరిచి ఉపాధి కల్పిస్తున్నట్లు వ్యాపార సంఘ నాయకులు తెలిపారు. పలాస–కాశీబుగ్గలో మొత్తం 250కు పైగా జీడి పరిశ్రమలు ఉండగా 15వేల మందికిపైగా కార్మికులు ఉపాధి పొందుతున్నారు. 19 రోజుల పాటు పరిశ్రమలు బంద్ కావడంతో కార్మికులు వేతనాలు లేక ఇబ్బందులు పడ్డారు. కార్మిక సంఘం నాయకులు.. జీడి వ్యాపారులతో చర్చించినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో ఇటీవల జీడి వ్యాపార సంఘ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కార్మికులు నిరసన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జీడి గింజలకు మార్కెట్ లేకపోవడంతో ఆ ప్రభావం పలాస జీడి మార్కెట్‌పై పడింది. పలాస జీడిపప్పు మన దేశంతో పాటు అరేబియాకు ఎక్కువగా ఎగుమతి అవుతుంటుంది. జీడి పిక్కల ధరలు పెరగడం, పప్పు రేట్లు పతనం కావడంతో అప్పటికే టన్నుల కొద్ది జీడిపప్పు నిల్వలు వ్యాపారులు, బ్రోకర్ల వద్ద ఉండిపోయింది. ఈ నేప?థ్యంలో సామూహికంగా బంద్ పాటిస్తే కొంతవరకూ ఉన్న సరుకులు అమ్ముడవుతాయని వ్యాపారులు భావించారు. అయితే కార్మికుల నుంచి ఒత్తిళ్లు పెరగడంతో పరిశ్రమలు తెరిచారు.

# అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం యోగా



గజపతినగరం (తెలంగాణస్ఫూర్తి)జూన్ 22: యోగాసనాల వలన అద్భుతమైన ఆరోగ్య విజ్ఞానం కలుగుతుందని పాతబగ్గాం మాజీ సర్పంచ్ లెంక చిన్ననాయుడు అన్నారు. శనివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిన్నంనాయుడు ఆధ్వర్యంలో పాతబగ్గాం ప్రభుత్వ హైస్కూల్లో యోగాసనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కొన్ని నిమిషాల పాటు యోగా చేస్తే వారి మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీరాన్ని మనసును బ్యాలెన్స్ చేసే శక్తి యోగాభ్యాసానికి మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువత పప్పల శ్రీను, వసంత, సన్యాసిరావు పాల్గొన్నారు.

# "శ్లోక ది గ్లోబల్ స్కూల్" ఇస్నాపుర్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : 22జూన్ రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం చాలా ఘనంగా జరుపుకున్నాము. శ్రీ కృష్ణవేణి గారు మరియు అకాడమిక్ కో- ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి విద్యార్థులందరికి యోగా సాధన చేయడం వల్ల మీ మానసిక స్థితిని తక్షణమే మెరుగుపరుస్తుందని, ఇది మీ శరీరానికి ఉత్తేజాన్ని శక్తిని ఇస్తుందని, యోగా చేయడం వలన శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, ఎంతో చక్కగా విద్యార్థులకు యోగ గురించి అర్థమయ్యే విధంగా వివరించారు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో యోగా ఆసనాలు వేయడం జరిగింది.



# యోగతో శరీరక మానసిక ఆరోగ్యం

## బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కే అశోక్ కుమార్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22జూన్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ కేంద్రంలోని నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశానుసారం వట్పల్లి మండల కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యం, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ అంతర్జాతీయ యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ యోగ, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతో పాటు శరీరక ఆరోగ్యం లభిస్తుందని, యోగ పురాతన ఆధ్యాత్మిక అభ్యాసం అన్ని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మండల హిందూ వాహిని, శాంతి నికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ బస్వరాజు, అనిల్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పట్లోల అరవింద్, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, మండల ఓబిసి మోర్చా, అధ్యక్షులు సంగమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు యాద గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, పాండు, ఆంజనేయులు, మడపతి నాగరాజు, ఇందు వాహిని మండల అధ్యక్షులు బాలాజీ, బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఎంటీఎస్ ఉపాధ్యాయులకు సర్దుబాటు

* గురువులు లేని పాఠశాలలకు ప్రాధాన్యం
* మిగిలిన వారిని క్లస్టరు టీచర్లుగా కేటాయింపు
* సీనియార్టీ జాబితాను విడుదల
* జిల్లాలో 371 మందికి స్థానచలనం



నరసన్నపేట,(సందేశం టైమ్స్)జూన్ 22: కాంట్రాక్ట్ విధానంలో మినిమం టైంస్కేల్ (ఎంటీఎస్)తో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. అవసర ప్రాతిపదికన వీరిని పాఠశాలలకు కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను నిర్దేశిస్తూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులను ఈ విద్యాసంవత్సరానికి కొనసాగిస్తూ ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల్లో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు బదిలీ అయినా, రిలీవర్ రాక కొందరు ఉపాధ్యాయులు ఆ పాఠశాలల్లోనే విధులు నిర్వహిస్తున్నారు. అటువంటి పాఠశాలల్లో ఎంటీఎస్ ఉపాధ్యాయులను మొదటి ప్రాధాన్యతగా నియమించనున్నారు. జిల్లాలో 371 మంది ఎంటీఎస్ ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను విడుదల చేశారు. జిల్లాలో 2008, 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులను గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించారు. అప్పట్లో 400 మందికిపైగా ఉపాధ్యాయులకు కొలువు దక్కగా.. వారిలో ఇప్పటికే కొందరు పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 371 ఎంటీఎస్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరందరికీ స్థానచలనం కలిగే అవకాశం ఉంది. రెగ్యులర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు పూర్తయి కొత్తస్థానాల్లో చేరారు. ఈ నేపథ్యంలో ఆయా పాఠశాలల్లోని ఎంటీఎస్ ఉపాధ్యాయులను అవసరం ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని డీఈవోలకు కమిషనర్ ఆదేశించారు. ఈనెల 20 నాటికి ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కాగా.. విశాఖలో జరిగే ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమానికి పీఎం నరేంద్రమోదీ హాజరకానున్నారు. ఆ కార్యక్రమం ఏర్పాట్లలో విద్యాశాఖ నిమగ్నమైంది. దీంతో ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో ఎంటీఎస్ ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను ఈనెల 25 నాటికి పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులు సర్దుబాటులో 2008 డీఎస్సీ అభ్యర్థులకు తొలి ప్రాధాన్యమిస్తారు. తర్వాత 1998 డీఎస్సీ అభ్యర్థులకు ఇస్తారు. అసలు టీచర్ లేని పాఠశాలలకు ముందుగా కేటాయిస్తారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు రెండో ప్రాధాన్యమిస్తారు. రెండు లేక అంతకంటే ఎక్కువ ఎస్జీటీ పోస్టులు మంజూరై ప్రస్తుతం ఒక టీచర్‌తో నడుస్తున్న స్కూళ్లకు కేటాయించనున్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం




నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

శ్రీకాకుళం (సందేశం టైమ్స్) జూన్ 22: మునిసిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆ సంఘ గౌరవాధ్యక్షుడు పి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కల్యాణి అప్పలరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగర పాలకసంస్థ కార్యాలయం వద్ద ఆ సంఘ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగర పంచాయతీలు, మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలన్నారు. జనాభా కు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు.

# యెగాతో ఆరోగ్యం



యోగాసనాలు వేస్తున్న విద్యుత శాఖ ఎస్ఈ, ఉద్యోగులు

విద్యుత శాఖ ఎస్ఈ ఉమాపతి

కల్లూరు,(సందేశం టైమ్స్)జూన్ 22: ప్రతి రోజు యోగా చేస్తే ఆరోగ్యం గా ఉంటారని కర్నూలు విద్యుత శాఖ ఎస్ఈ ఎం.ఉమాపతి అన్నారు. నగరంలోని విద్యుతభవన ఆవరణలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నద్ధత కార్యక్రమంలో భాగంగా యోగా గురువు పెరుమాళ్ల సత్తయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులకు అభ్యాసనం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మే 21 నుంచి జూన 21 వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుకుంటున్నామని ఎస్ఈ తెలి పారు. టెక్నికల్ ఏఈ ఓబులేసు, కనస్ట్రక్షన ఈఈ మహేశ్వరరెడ్డి, కర్నూలు టౌన డివిజన ఈఈ టి.శేషాద్రి, లత, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలకు సంప్రదాయ దుస్తుల్లో రావాలి



* మాట్లాడుతున్న ఈవో కేఎన్‌వీడీ ప్రసాద్
* ఉదయం 7 నుంచి సాయంత్రం 6వరకు ప్రత్యేక దర్శనాలు
* ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిందే
* ఆదిత్యాలయ అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణే లక్ష్యం
* కార్యనిర్వహణాధికారి కేఎన్‌వీడీ ప్రసాద్

అరసవల్లి, (సందేశం టైమ్స్) జూన్ 22 : ప్రత్యేక పూజలకు భక్తులు సంప్రదాయ దుస్తుల్లోనే రావాలని అరసవల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎన్‌వీడీ ప్రసాద్ అన్నారు. ఆలయం అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తామన్నారు. అరసవల్లిలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. భక్తులకు మరిన్ని సేవలను అందించనున్నట్లు తెలిపారు. 'ప్రస్తుతం మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే స్వామి ప్రత్యేక దర్శనానికి అనుమతి ఉంది. ఇకపై ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక దర్శనాలకు అనుమతిస్తాం. రూ.100, రూ.300 టిక్కెట్లపై గర్భగుడిలోకే అనుమతిస్తాం. ఆదివారం మాత్రం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి మాత్రమే భక్తులకు అంతరాలయ దర్శనం కల్పిస్తాం. క్షీరాభిషేకం, స్వామి కల్యాణం, ప్రత్యేక సేవలకు హాజరయ్యే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తుల్లోనే రావాలి. పురుషులు పంచె, చొక్కా ధరించాలి. స్త్రీలు చీర లేదా చుడీదార్ ధరించాలి' అని ఈవో సూచించారు. 'ఉద్యోగులు సమయాపాలన పాటించాల్సిందే. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డోలు వాయిద్యకారుడికి రూ.500 జరిమానా, షోకాజ్ నోటీసు జారీ చేశాం. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా కఠినచర్యలు తప్పవు' అని ఈవో హెచ్చరించారు. 'ఇంద్రపుష్కరిణిని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఇందులో భాగంగానే ఇంజనీరింగ్ సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకున్నాం. త్వరలోనే ఇంజనీరింగ్ సిబ్బంది ఆలయానికి రానున్నారు. గతంలో వేసిన టెండర్లు రద్దయ్యాయి. అంచనాలు మళ్లీ రూపొందించి.. టెండర్లు పిలిచి.. పుష్కరిణి అభివృద్ధి పనులు చేపడతాం. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపడతాం. విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదించి.. సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తాం. నాయకులు, అధికారులు, భక్తులు, అర్చకుల సహాయంతో ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామ'ని ఈవో తెలిపారు.

# క్యాబినెట్ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న కార్మిక సంఘాల నాయకులు

కేంద్ర, కార్మిక సంఘాల డిమాండ్




కర్నూలు(సందేశం టైమ్స్) జూన్ 22: పని గంటలు పెంచి కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్లకు ఊడిగం చేసే తెలుగుదేశం పార్టీ క్యాబినెట్ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. క్యాబినెట్ నిర్ణయాలకు వ్యతి రేకంగా కేంద్ర, కార్మిక సంఘాల పిలుపుమేరకు కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు బి.వెంకటేష్, సీఐటీయూ నగర కార్యదర్శి విజయ్ అధ్యక్షతన ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎండి.అంజిబాబులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసింద న్నారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు కూటమి ప్రభుత్వం తన క్యాబినెట్ సమావేశంలో ఎనిమిది గంటల పనివిధానాన్ని 10 గంటలు, 12 గంటలుగా మార్చి కార్మికుల కడుపులు కొట్టేందుకు ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా రికార్డుల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా చూపించారని అన్నారు. కార్యక్రమంలో ఐఎనటీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, ప్రభుదాసు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

# కార్వేటినగరంలో ఘనంగా అంతర్జాతీయ యోగా



కార్వేటినగరం(సందేశం టైమ్స్) జూన్ 22: కార్వేటినగరం ఆర్కేఎస్‌ఆర్ ప్రభుత్వ హై స్కూల్ నందు శనివారం ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించరు. ఈ కార్యక్రమన్నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్వేటినగరం మండలం ఎంపిడిఓ చంద్రమౌళి మండల స్పెషల్ ఆఫీసర్ ,కార్వేటినగరం మండలం ఫారెస్ట్ రేంజర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోకి యోగాని తీసుకుని వెళ్లి 11 వ అంతర్జాతీయ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం స్కూల్ కమిటి చైర్మెన్ షేక్ సందాని మాట్లాడుతూ యోగా శరీర ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు శక్తిని పెంచుతుందని, జీవన శైలిలో సమతుల్యతను ఏర్పరుస్తుంది,మనమందరం యోగాను జీవనంలో భాగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. హొకార్యక్రమంలో ఆర్కేఎస్‌ఆర్ హెచ్ ఎం.కోటేశ్వర రావు,స్కూల్ కమిటీ చైర్మెన్ షేక్ సందాని,యోగా గురువు పి.డి.లు మాండవ్య, అరుణ ,ఉపాధ్యాయులు ఉమాశంకర్ ,రమేష్ ,వేణు గోపాల్ ,జవహరి బేగం ,నిర్మల నిరంజని, పలువురు ఉపాధ్యాయులు, పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు..

# కాశీలో వృద్ధ దంపతుల ఆత్మహత్య

కాళ్ల, (సందేశం టైమ్స్)జూన్ 22: శివుడి సన్నిధిలోనే మరణం పొందాలని భావించారా దంపతులు. అను కున్నట్లుగానే వారు వారాణసి వెళ్లి మానస సరోవర్ ఘాట్ వద్ద బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు, బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాళ్ల మండలం వేంపాడుకు చెందిన వృద్ధ దంపతులు వీరమల్లు గంగారావు(75), అప్పా యమ్మ(70). వారి కుమారుడు, ఇద్దరు కుమార్తెలకు వివాహాలు కావడంతో వేర్వేరు ప్రాంతాల్లో ఉంటు న్నారు. ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, కుటుంబ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని చెబుతారు. ఎప్పటి నుంచో కాశీకి వెళ్లాలని ఉందని, అక్కడే శేష జీవితం గడుపుతూ శివైక్యం చెందాలని వారు ఇటీవల బంధువులు, స్నేహితుల వద్ద చెబుతుండేవారు. 16 రోజుల క్రితం కొంతమంది యాత్రికులతో కాశీ వెళ్లారు. ఇన్ని రోజులు గడిచినా రాకపోయే సరికి రాత్రి పెద్ద కుమార్తె తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో తమకు ఇక్కడ బాగానే ఉందని, ఇక్కడే ఉండిపోతామని చెప్పారు. గంటకుపైగా పిల్లలు, మనుమల తో సంతోషంగా మాట్లాడారు. ఇది జరిగిన కాసేపటికే మానస సరోవర్ ఘాట్‌లో పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006